అక్కయ్యని చూడగానే నామనస్సు ఆవేదనతో అలమటించింది. సుమంగళిగా కళకళలాడవలసిన నీవు వితంతువుగా మోడువారిన బ్రతుకు బ్రతుకుతూ జీవచ్ఛవంలా జీవితం గడపవలసిన కర్మ పట్టిందికదాయని వాపోయాను

ఒకరికొరకు మరొకరి జీవితం బలైపోయింది.

మాది అతిచాదస్తమయిన కుటుంబం. చిన్న అగ్రహారంలాంటి పల్లెటూర్లో ఆవాతావరణంలో పుట్టి పెరిగిన మాకుటుంబసభ్యులకు కాలంమారుతున్నా-ఇరవైఒకటవ శతాబ్దంలోకి అడుగు పెట్టబోతున్న నాగరికత పెరిగి చాదస్తపుభావాలు మూఢనమ్మకాలూ, ఆఆచారాలూ— సాంప్రదాయాలూ పోలేదు. ఆడదానికిచదువు అవసరంలేదు అన్నభావన ఆ అగ్రహారం వాతావరణంలో అతిగా బలపడిన కారణముచేత అక్కయ్యని స్కూలుకి పంపలేదు.

రేపో-నేడో చావటానికి సిద్ధంగా వున్ననాయనమ్మ పెద్దమనుమరాలిపెళ్ళి జరిగితీరాలని పట్టుబట్టింది. శారదా బిల్లు పాసైపై బాల్యవివాహాలు అరికట్టబడ్డప్పటికీ మాచాదస్తపు కుటుంబ ఆచారాల్ని మాత్రము ఆచట్టము ఏం చేయలేకపోయింది.

పద్నాలుగేళ్ళకే అక్కయ్యకి పెళ్ళి చేసారు. తృప్తినాన్నమ్మ మాపిండాముసిలావిడ. వారిదురదృష్టమో- అక్కయ్యో దురదృష్టమోకాని అక్కయ్య అత్తవారింటిలో అడుగుపెట్టిన సంవత్సరంలోపునే ఆశలు— ఆశయాలు తీరకుండానే- దాంపత్యలత పూర్తిగావికసించి పుష్పించకుండానే జీవిత పుష్పము పూర్తిగా విచ్చుకోకపూర్వమే ఆమెజీవితం మోడయింది. వితంతువుగామిగిలిన కూతుర్ని చూసి కుమిలిపోయారు అమ్మా-నాన్న

”బంగారంలాంటి మా అబ్బాయిని పొట్టనబెట్టుకుంది. మరిఇంకెన్నిఅనర్థాలు వాటిల్లుతాయో మేముంచుకోము.అన్నారు వాళ్ళ అత్తవారు. బావ చనిపోడానికి అక్కయ్యబాధ్యురాలెలా అవుతుంది?తనికి చావువచ్చింది.చచ్చాడుఅక్కయ్యని వాళ్ళఅత్తవారు ఎందుకు ఆడిపోసుకుంటున్నారు. అని నాచిన్నమెదడుతో ఆలోచించేదాన్ని.

వితంతువుగా అక్కయ్య అడుగు పెట్టగానే మనోవ్యాధితో మంచం పట్టిన అమ్మా-నాన్న కూడా చనిపోయారు. అప్పటికే అక్కయ్యకి పెళ్ళయింది వదినకూడా వచ్చింది. అన్నయ్య ఆ వూర్లోనే జిల్లాపరిషత్‌లో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. “మీకోడల్ని మీరుతీసుకెళ్ళండి” అని చెప్పడానికి వెళ్ళాడు అన్నయ్య అమ్మా-నాన్నగారూ పోయిన తర్వాత “ఏముహూర్తాన మీచెల్లెలు మా గడపతొక్కిందో ఆనాడేఅనర్థాలు పట్టుకున్నాయి మాయింటికి. అన్నారు వారు అన్నయ్యకూడా రెచ్చిపోయాడు. ఏముహూర్తాన నీవాడికి మాచెల్లెల్నిచ్చామో మీఅబ్బాయి మాగడప తొక్కగా” మాఅమ్మా నాన్న హరీమన్నారు. అన్నయ్య బదులుచెప్పాడు.

అర్థంలేని మూఢనమ్మకాల్తో పండు లాంటి జీవితానికి దూరమయిన అక్కయ్య జీవితము మోడుబారిపోయింది. ఇప్పుడు అన్నయ్య పంచ చేరింది, చదువుకూడా లేని అక్కయ్య ఎలా జీవించగలదు? ఎప్పుడయితే ఆమె యింటికి వచ్చేసిందో పనిమనిషిని మాన్పించింది వదిన. పల్లె వాతావరణములో పెరిగిన అక్కయ్య అమాయకత్వముతో గానుగెద్దులా చాకిరీ చేయడమే ప్రధాన కర్తవ్యముగా భావించేది- అయినా ఈ సడింపులు- చీదరింపులు తప్పేవికావు.

అమ్మా-నాన్న పోయిన తరువాత పిన్ని నన్ను పట్టణం తీసుకెళ్ళి చదివించబట్టి యింత అయ్యాను-లోకంపోకడ తెలిసి సమస్యల్ని ఎదిరించే గుణం అలవడింది.

“వాళ్ళు వచ్చేవేళయింది. తయారయి వుండు. అజ్ఞాపిస్తున్నట్లు అని విసురుగా బైటకు నడిచాడు అన్నయ్య చిట్లించిన వదనంతో. అన్నయ్యననురించింది వదిన.

“వేణీ!” అక్కయ్య పిలిచింది.

ఆమె గొంతుక బాధవల్ల- దుఃఖంవల్ల బొంగురు పోయింది. బాధను దాచుకోడానికి ప్రయత్నిస్తోంది.

“వాళ్ళు వచ్చేస్తారు. త్వరగా తెములు.” బాధను దాచుకుంటూ అంది అక్కయ్య.

“అక్కయ్యా! మనస్ఫూర్తిగానే అంటున్నావా?” ఆ ముసలతన్ని నేను వివాహం చేసుకోవడం మనస్ఫూర్తిగా నీకిష్టమేనా? చెప్పు అక్కా- చెప్పు” ఆవేశంగా ఆవేదనగా అన్నాను.

“వేణీ! ఈ నరకం నుండి తొందరగా బైటపడ్తావని నేను సంతోషంగా అంగీకరిస్తున్నాను. అక్కడయినా సుఖంగా వుండగలవని తలుస్తున్నాను. నా పరిస్థితి చూస్తున్నావు కదూ!”

అంటున్న ఆమె నులనుండి రెండు కన్నీటి బిందువులు జారి క్రిందబడ్డాయి.

“అయ్యో! ఈ మధ్యతరగతి కన్నెల జీవితాలు ఇంతేనా! అన్యాయాలకి ఆహుతి కావాల్సిందేనా? ఈ సమాజంలో ధనిక కన్నెల జీవితాలు పరవాలేదు. పేదవారుకూడా వారికి తగిన వారిని కట్టుకుని తృప్తి పడ్తారు. ఈ, మధ్యతరగతి కన్నెలు పగటి కలలు కంటారు. ఆశాసౌధాలు ఏర్పరచుకుంటారు, పరిస్థితులను ఎదుర్కొనే శక్తి లేక-ఆర్థిక పరిస్థితులకు తలవంచి అనామకులను, అసమర్థులను-రెండో పెళ్ళివాళ్ళను పెళ్ళాడి, సంతృప్తిలేని సంసారం సాగిస్తూ జీవితాన్ని ముందుకు ఈడ్చుకుపోతున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో స్త్రీ ప్రక్కదారులు పడుతోందంటే ఆ స్త్రీదా తప్పు? ఆమెకి అన్నివిధాల సంతృప్తి కలిగినపుడు ప్రక్కదార్లు పట్టే అవకాశం ఎందుకు కలుగుతుంది? ఆర్థికంగా-మానసికంగా-శారీరకంగా సంతృప్తిలేని నాడేకదా వాటిని వెతుక్కోడానికి ముందుకు అడుగు వేస్తుంది.”

పై ఆలోచనల్తో నా హృదయంలో బాధ సుడులు-సుడులుగా బయటకొస్తోంది. తప్పదనుకుంటూ అయిష్టం

గానే అలంకరణ పూర్తి చేశాము. ఇంతలోనే వాళ్ళు వచ్చారు,

“రండి...రండి!”అన్నయ్య కంఠం.

వంటింట్లోనుండి “వదిన నన్ను పిలిచింది. అయిష్టంగా వంటింటివేపు నడిచాను నేను.

“ఈ కాఫీ-ఫలహారాలు తీసుకెళ్ళి వాళ్ళకియ్యమ్మా.” ఆజ్ఞాపిస్తున్నట్లు అంది వదిన.

నా వదనంపై విచార భావాలు కనబడనీయకుండా కృత్రిమ సిగ్గును తెచ్చిపెట్టుకుంటూ వారున్న వేపు కాఫీలు ఫలహార ప్లేట్లు పట్టుకు బయలుదేరాను.

“ఈమే నాచెల్లెలు కృష్ణవేణి. ఇంటర్ వరకూ చదివింది”. అన్నయ్యఅన్నాడు.

“అలాగా!” వచ్చినాయనకంఠం వినిపించింది. తలపైకెత్తి వచ్చినవారిని చూసేను. నావయస్సేవుంటుంది. ఇంచుమించుగా ఓ అమ్మాయి వచ్చింది. ఓ నడివయస్కురాలుకూడా కనిపించింది, అంతకు పూర్వమే వదినవల్ల అతని కూతురు-అక్కగారూ వస్తారని విన్న నేను వాళ్ళే వీళ్ళుకాబోలుఅనుకున్నాను.

నన్ను నఖశిఖ పర్యంతం పరీక్షగా గ్రుచ్చిగ్రుచ్చి చూస్తోందావిడ. నా చేతులోనుండి ఫలహారాల ప్లేట్లు, కాఫీ గ్లాసులు తీసుకుని వచ్చిన ముగ్గురికీ ఇస్తున్నాడన్నయ్య, ఇలాంటిసమయంలో వదినేనా ఇక్కడికి రావచ్చుకదా అనుకున్నాను.

ఆడవాళ్ళిద్దరూ నన్ను కూర్చోమని చెప్పకపోయినా చాపమీద చతికిలబడ్డాను.

ఆ అమ్మాయి నావంక జాలిగా చూస్తోంది. రేపొద్దున పెళ్ళయిన తరువాత నన్నేమని పిలవాలన్నట్లున్నాయి, ఆమె చూపులు. చిన్నతనంనుండి ఆత్మాభిమానం పాలెక్కువయిన నేను ఆ చూపులకు తట్టుకోలేకపోయాను,

“ఒక్క పాటపాడుతావా అమ్మాయ్!“ వచ్చినావిడ అడిగింది. నాగుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

“గొంతుక నొప్పిగావుందండీ!” అన్నాను. నా ఆరాటాన్ని- ఆవేదనను కప్పిపుచ్చుతూ.

“పోనీలేవే అక్కయ్యా! పెళ్ళయ్యాక తీరుబడిగా కూర్చుని నీ మరదలిచేత పాటలు పాడించుకుని విందువుగాని” గారపట్టిన పళ్ళను పైకి కనిపించేటట్లు ఒక్కసారి రాక్షసుడు నవ్వినట్లు నవ్వేడు ఆ వృద్ధ పెళ్ళికుమారుడు. నాకు ఓమూల భయం రెండోవైపు అసహ్యం, కోపం కలిగాయి. అప్పుడె వరసలు కలిపేస్తున్నాడే! డబ్బుండగానేసరా? సభ్యతా-సంస్కారం వుండద్దూ? నా మెళ్ళో తాళికట్టడానికి సిద్ధపడుతున్న ఇలాంటి వాళ్ళు అక్కయ్యలాంటి వితంతువుల జీవితాల్ని నందనవనం చేయకూడదూ? మాలాంటి ముక్కుపచ్చలారని కన్నెగులాబీలను నలిపివేయడమేనాపని. డబ్బులేనంతమాత్రాన మాకు ఆత్మాభిమానం-ఆత్మగౌరవం వుండవా? నాస్థానంలో తనకూతురేవుంటే సహించగలడా? ఆర్థికంగా వెనుకబడి అసహాయస్థితిలో వున్నామని ఆ ముసలిడొక్కుని కళ్ళ

కద్దుకుని చేసుకుంటాననుకుంటున్నాడు. నన్ను చేసుకునేబదులు అక్కయ్య లాంటివాళ్ళను చేసుకుని వారి జీవితాల్లో సుధారసం చిలికించకూడదూ?" ఆవేశంతో వూగిపోతూ మనసులో కసిగా అనుకున్నాను.

నా ఆవేశాన్ని అర్థంచేసుకున్న అన్నయ్య లోపలికెళ్ళమన్నట్లు సంజ్ఞ చేశాడు". లోనికి దారితీసానునేను.

"బావగారూ ! మా చెల్లినిచూశారు. మీ ఉద్దేశ్యం ఏంటి ? అన్నయ్యకంఠం.

"ఉద్దేశ్యానికేముంది. ఆశ్వీజ మాసంలో ముహూర్తాలు పెట్టుకుందాం అన్నవరమో- సింహాచలంకొండమీదో పెళ్ళి ఏర్పాట్లు జరిపిద్దాం", అన్నాడు ఆ ముసలి పెళ్ళికొడుకు.

నా ప్రమేయం లేకుండానే వాళ్ళ నిర్ణయాలు వాళ్ళే వెల్లడి చేసుకుంటున్నారు. చిన్నప్పటి నుండి స్వతంత్ర భావాలు నా శరీర అణువణువులో జీర్ణింప చేసుకున్న నేను వారికి ఎదురు చెప్పలేకపోయాను. ఎందుకు నాలో ఈ బలహీనత ఏర్పడిందో అర్థం కాలేదు.

"స్త్రీ అబల కాదు. సమాజంలో మగవాడు స్త్రీని అబలగాచేసి అణచి వుంచాడు. తన చెప్పుచేతల్లో వుండేటట్లు చూసుకున్నాడు. ఆమెను వంటింటికి శారీరక సుఖానికి మాత్రమే వినియోగించి తన స్వార్థబుద్ధిని వెల్లడి చేసుకున్నాడు మగవాడు. ఆదినుండి మగవాడు స్త్రీని ఎలాబానిసగాఅణచిపెట్టియుంచాడో అర్థం చేసుకుంది నేటి మహిళా లోకం, కళ్ళు తెరిచింది. కాలు దువ్వింది. సవాలుకి సవాలుచేసి ఆత్మ విశ్వాసంతో ధైర్యంగా ముందు కడుగు వేస్తోంది.

పెరటి అరుగు చివర ఎంత సేపు నుంచి చీకటిలో ఆలోచిస్తున్నానో నాకే తెలియదు.

"వేణీ! అన్నం తిందువుగానివిరా!" అక్కయ్య పిలిచింది

"నా కాకలిగా లేదక్కయ్యా!"

"అన్నం మానేస్తే జరగవల్సింది జరగకుండా వుంటుందా?" వేదాంతిలా అంది అక్కయ్య.

"అక్కయ్యా! ఇంతవరకూ నీజాడ లేదేమిటి?" అన్నాను.

"నాలాంటి వితంతు స్త్రీలు శుభసమయాల్లో ఎదురుపడకూడదు కదూ? అందుకే వాళ్లుపెళ్ళేవరకు పెరట్లో కూర్చున్నాను.

అమాయకత్వంతో అక్కయ్య అలా అంటూ వుంటే ఆ మాటలు వినగానే ఆమెపై నాకు జాలికలిగింది. అర్థంలేని మూఢనమ్మకాల్తో ఒక సాటి స్త్రీని ఇంకా శిథిమూరుమూలగ్రామాల్లోగుర్తించకుండా కాలం మారుతున్నా-సమాజంలో క్రొత్త పోకడలు వస్తున్నా కొన్ని కుటుంబాల్లో అక్కయ్యలాంటి వితంతువులు, భర్త ఆదరణ నోచుకోలేని స్త్రీల మనస్సును ఎంత నొప్పిస్తున్నారో?" అని ఆలోచిస్తున్న నా మనస్సు ఆవేదనతో బరువెక్కింది. అక్కయ్యలాంటి అమాయక స్త్రీలు సమాజంలో అక్కడక్కడ ఎదురుపడ్తూనే వుంటారు.

"అక్కయ్యా! ఇందాక మనింటికి వచ్చినతన్ని పెళ్ళి చేసుకోకూడదూ! నిన్ను సుమంగళిగా చూడాలని వుంది." అన్నాను.

"నేనా?"

"వినరాని మాట విన్నట్లు అలా పులిక్కిపడుతావేమి? ఏంమగవాడు భార్య పోతే రెండు-మూడు పెళ్ళిళ్ళయినా చేసుకోవచ్చుకాని, భర్తచని పోయిన అడది తిరిగి ఎందుకు పెళ్ళి చేసుకో గూడదూ?

"వేణీ? మగవాడు పెళ్ళాడ్డమనేదిఆది నుంచి వస్తున్న సాంప్రదాయం. ఆడది మాత్రం కొన్ని కట్టుబాట్లకి కట్టుబడి యున్నట్లు చేసి మళ్ళీపెళ్ళి నిషేధించింది సమాజం.

"కొన్ని కులాలలోనూ - కొన్ని కుటుంబాలలోనూ మారు మనువులు చేసుకోటం లేదా?"

"చేసుకోవచ్చు. కాని మన కుటుం బాలలో ఇంతవరకూ అపని ఆచరణలో రాలేదే!"

"ఏంటక్కా! నీచాదస్తం, సమాజం మనుష్యులూ ఒకరోజుకంటే మరో రోజుకి మారుతూ వుంటే, సమాజంలో కొత్త కొత్త ఆచారాలు ఆచరణకి వస్తూ వుంటే, సమాజం ప్రగతిపథంవేపుఅడుగు వేస్తున్న సమయంలో - వైజ్ఞానికంగా ముందుకు పరుగులు పెడ్తున్న ఈకాలంలో నీవిలాంటి అమ్మమ్మ కబుర్లు చెప్తూ వుంటే నాకు నీమీద జాలి కలుగుతోందే! మగవాడేనాపులుపు-ఉప్పు-కారం తిన్న మనిషి, అడది తినలేదా? మగవాడిలో నేనా రక్తం ప్రవహిస్తోంది. ఆడదానిలో ప్రవహించటం లేదా? ఇక నీతో మాట్లాడి లాభంలేదు. ఎవరు ఏ పని పురమాయించినా గంగిరెద్దులా తల ఊపుతూ చేసేడమే నీపని" అన్నాను అక్కయ్యతో వాదించి లాభంలేదని, రెండుమెతుకులు కెలికి చెయ్యికడుక్కు న్నాను. నిద్రరావటంలేదుఆరాత్రి. ఆలో చనలతో సతమతమవుతోంది. కారు చీకటిలో కాంతి పుంజంలా నా హృద యంలో అకస్మాత్‌గా ఒక ఆశాకిరణం మెరిసింది. శారద అ క్షణంలో నాకు గుర్తొచ్చింది. గడియారం పన్నెండు గంటల కాలాన్ని సూచిస్తోంది. నింగిపై తారకలు మిలమిల మెరుస్తున్నాయి. కీచురాళ్ళ ధ్వనితో పరిసరాలు మారు మ్రోగుతున్నాయి.

శారదతలంపుకి రాగానే మూడుసంవ త్సరాలక్రిందటి సంఘటన తలుచుకోడ ములో నిమగ్నమయింది నా మనస్సు. గతమంతా నాకళ్ళెదుట మబ్బు తెరల్లా కదలాడుతున్నాయి.

* * *

అనాడు—

ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు వ్రాసినేనూ-శారద బయటకు వచ్చాం. శారదకి నాకూ ఒకే కంచములోతిని- ఒకే మంచంపై పడుకోకపోయినా స్నేహం అలాకలిసిపోయింది. ప్రాణ స్నేహితుల య్యాము.

"తరువాత నీ ప్రోగ్రాం ఏంటి?"

శారద అడిగింది.

"నన్ను చదివించటం వదిన కిష్టం లేదే, ఇంతవరకూ చదివింది చాలు. ఇంట్లోపడి ఉండ మంచి దానికి పైన అన్నాడు అన్నయ్య. నాకింకా చదవాలనే వుంది. నామాటకేంకాని నీవేంచేయదల్చుకున్నావు?

"అమ్మా-నానమ్మా చదువు మానేసి చక్కగా పెళ్ళి చేసుకోమంటున్నారే!"

"పెళ్ళా?"

"అవునే! జీవితములో ముందో-వెనకో మగవాడికేనా-ఆడదానికేనా, పెళ్ళి తప్పదుకదా?"

"నీవలా అనుకుంటున్నావా?"

"అనుకోడమేంటి వున్న మాటే కదా?"

"పెళ్ళిలేకుండా ఆడదిజీవించలేదా?"

జీవించచ్చు అనుకో. అయితే పెళ్ళితోనే స్త్రీ జీవితానికి పరిపూర్ణత వచ్చేది. ఆడదానికి పురుషుడు అండగా వుంటేనే సమాజంలో ఆడదాని జీవితం ఒడిదుడుకులులేకుండా సాఫీగా సాగిపోతుంది. గట్టులేకపోతే నీరు పైకి ఎలావచ్చేస్తుందో ఆధారంలేని స్త్రీ అంత త్వరగా పతనం చెందడానికి అవకాశముంది.

"శారద భావాలు నాకు నచ్చలేదు. పెళ్ళిలేకుండా ఆడది ఎందుకు జీవించలేదు? అనాదినుండి ఆడదాని జీవితాన్ని వంటింటికి అంకితంచేసేడు మగవాడు. ఆడదాన్ని అందలం ఎక్కిస్తే తనకి సవాలుగా నిలుస్తుందో అన్న భావంతో అన్ని విషయాలకి ఆమెని దూరంగా వుంచేడు తనకు వంటచేసిపెట్టే మనిషిగా కామసుఖాన్ని ఇచ్చే మనిషిగామాత్రమే గుర్తించాడు మగవాడిలో అణువణువునా తనమాటే నెగ్గాలనే పట్టుదల జీర్ణించుకుపోయింది. ఇటువంటి వాతావరణానికి అలవాటుపడ్డ మన అమ్మమ్మలూ-నాయనమ్మలూ ఇప్పటి ఆడవాళ్ళను చూసి.... నేటికాలం ఆడవాళ్ళకి భయం-భక్తి లేదమ్మా! మేము మునుపు మగవాళ్ళ ఎదురుగా మాట్లాడేవాళ్ళమా? ఎదురుపడేవాళ్ళమా? భర్తకయినా తలుపుచాటునుండే సమాధానం ఇచ్చేవాళ్ళం" (మరి పిల్లల్ని ఎలాకనినట్టో?) అంటారు వారి మాటలు నాకు నవ్వుతెప్పించేవి. ఆడదానికి ఆడదే శత్రువవుతోంది. బానిస బ్రతుకునుంచి బయటపడ్డం ఇష్టంలేని చాదస్తపు బామ్మలూ-అమ్మమ్మలూ ఇలాగే మాట్లాడుతారని నాకు వారిపై కోపంవచ్చేది.

కాలం మారింది. కాలంతోపాటే మనుష్యులూ-వాళ్ళ మనుగడలూ మారుతున్నాయి. ఆడది తనకి జరిగిన అన్యాయాలను గుర్తించింది. కళ్ళు తెరచి-పురుషలోకంతో పోటీచేసింది. రాజ్యాలేలుతూ-రాకెట్లు నడుపుతున్న ఈ ఆధునిక స్త్రీ అబలకాదు సబల. ఆమెను అబల అనడం స్త్రీ లోకానికే అవమానం." అన్నాను శారదతో ఆవేశంగా.

"వేణీ! నీవెంత ఆవేశపడు. ఆడది ఆడదే, మగవాడు మగవాడే. అలావుంటే

నేటి సమాజం. ఆడదాని బలవంతపు మరణాలు- మానభంగాలు- వరకట్నపు చావుల్ని ఎవరైనా ఆపగలుగుతున్నారా? ఏ చట్టమైనా అలాంటివాళ్ళను శిక్షించ గలుగుతోందా? శిక్షించినా తాత్కాలికమే! మగవాడు తన పలుకుబడి నుపయోగించి -డబ్బు వెదజల్లి చట్టం పరిధిలోనుండే తప్పుకోగలుగుతున్నాడు. సెక్సువల్‌గా ఆడది బలహీనురాలు. ఆమెకో అండ వుండితీరాలి.అందుకే బాల్యంలో తల్లిదండ్రుల చాటున పెళ్ళైన తరువాత భర్త అండలోనూ- ఆ తరువాత పిల్లల దగ్గరా జీవితం గడుపుతుంది."

"శారూ! నీ భావాల్తో నేను ఏకీభవించలేకపోతున్నాను." అన్నాను పట్టుదలగా స్థిరమైన కంఠంతో,

"నేను చెప్పే మాటలు నీకు నచ్చకపోవచ్చు. మనం అనుకున్నంత త్వరిత గతిలో సమాజం ఇంకా ఎదగలేదు. సంకుచిత మనస్కులు - ఛాందస భావాలు గల మనుష్యుల్లో మార్పు రాలేదు, ప్రతీ ఒక్కరిలోనూ స్వార్థపు టాలోచనలు! అధికార పిపాస-పదవీ వ్యామోహం జీర్ణించుకుపోయాయి. ఇటువంటి సమాజంలో ఆడది అబలగా వుండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఆడది మగవాడ్ని ఎదిరించిననాడు ఆనాటితో వారిదాంపత్య-జీవితంలో కలతలు ఆరంభమై విడిపోయేవరకు వస్తుంది పరిస్థితి. ఆడదాన్ని అర్థంచేసుకొని తనతో సమంగా ఆమెను-ఆమె వ్యక్తిత్వాన్ని గుర్తించే ఔదార్యం పురుషుల్లో లోపించింది.

"అయితే అబలంటావా?"

"నేనలా అనడంలేదు. ఆడది పరిస్థితులకు లొంగిపోయి అబలగా వుండిపోతుంది. సాంప్రదాయాలు- వాతావరణానికి లొంగిపోయి అణుకువగా వున్నవాళ్ళు-సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు బలయి బండబారిన బ్రతుకు సాగిస్తున్నవారు రెండో పెళ్ళిచేసుకొని సుఖపడలేని వాళ్ళు మీ లక్కయ్యలా వితంతువులుగా మిగిలిపోయినవాళ్ళు భర్త ఇంకొకరితో కులుకుతూవుంటే అది కప్పిపుచ్చుతూ పైకి నవ్వుతూ లోపల ఏడుస్తూ జీవితంగడిపేవాళ్ళు భర్త చేత దెబ్బలుతిని ఆ బాధభరించలేక పుట్టింటికి వెళ్తే అక్కడ వదినగార్ల సూటిపోటీ మాటలకి తల్లడిల్లేవాళ్ళు కట్నాల బెడదవలన ముసలితనం దాపురించినా కోరికల్ని అణచేసుకొని పెళ్ళి కాకుండా జీవచ్ఛవంలా బతుకు వెళ్ళదీస్తున్న అభాగ్యురాళ్ళు ఒకళ్ళేంటి? ఇలాంటివాళ్ళెందరో వున్నారు ఈ సమాజంలో, వాళ్ళందరూ అబలలా? సబలలా?" నన్ను ప్రశ్నించింది శారద

"ఎన్నడూ నోరు విప్పి మాట్లాడని శారదకి ఇన్ని విషయాలు ఎలా తెలుసు? అని విస్తుపోతున్నాను. అయితే ఓటమి అంగీకరించడంఇష్టం లేక" అయిందా నీ వూకదంపుడుఉపన్యాసం" అన్నాను.

"నేను చెప్పింది నీకు బోరుగా వుండొచ్చు. అయితే నేను చెప్పినవి నగ్న సత్యాలు. మీ అక్కయ్యనే చూడు. మీ అక్కయ్యలాంటి వితంతువులకి వివాహం చేస్తానని సనాతన కుటుంబాల్లో ఏ తండ్రి ముందుకు వస్తున్నాడు? వితంతువుని పెళ్ళాడ్డానికి ఏ యువకుడు ముందడుగు వేస్తున్నాడు? అలా వచ్చేవాళ్ళు బహు తక్కువమంది. యువకుల మాట వదిలిపెట్టేయ్. రెండో పెళ్ళి వాడు కూడా తన్నెపిల్లనేకోరుకుంటున్నాడు కాని, వితంతు జీవితం నందనవనం చేస్తానని ముందుకు వస్తున్నాడా? అలా ముందడుగు వేసేవాళ్ళని వేళ్ళ మీద లెక్కపెట్టొచ్చు. కూతురు ముండమోస్తే మారుమాట్లాడనికన్న తండ్రి కొడుక్కి భార్యపోతేమర్నాడే పెళ్ళి పీటలమీద కూర్చోబెడ్తున్నాడు. రెండు కాకపోతే మూడు పెళ్ళిళ్ళయినా చేయ

## సంగీతాభిమానులకు తారకమంత్రం - మెనూహిన్

సంగీత ప్రియులను అర్ధశతాబ్దానికి పైగా అలరిస్తున్న పేరు యహూదీ మెనూహిన్. ఈ పేరు ఇప్పటికీ అభిమానుల్ని తారకమంత్రంలా తన్మయుల్ని చేస్తూనే వుంది. సుప్రసిద్ధ అమెరికన్ వయొలినిస్టు మెనూహిన్ ఇప్పుడు అగ్రశ్రేణి కచేరీలలో అతి అరుదుగా కనిపిస్తుంటారు. అయినప్పటికీ ఆయన కీర్తి చంద్రికలు కాంతులు వెదజల్లుతూనే వున్నాయి. ఆయనకు, ఆయన అభిమానులకు మధ్య అనురాగబంధం కొనసాగుతూనే వుంది. రష్యా నుంచి వలస వచ్చిన దంపతులకు న్యూయార్కులో జన్మించిన మెనూహిన్ ఆ తర్వాత కాలంలో రవిశంకర్‌తో కలసి రాగాన్వేషణ జరిపారు. స్టీఫెన్ గ్రావెల్లీలో కలసి "జాజ్" వినిపించారు. ఇంకా "యునెస్కో"లో పనిచేశారు, జాతి సమానత్వ సాధనకై కృషి జరుపుతూ దక్షిణ ఆఫ్రికాకు వెళ్ళివచ్చారు. ఇంగ్లాండుతో తను స్వంత సంగీత పాఠశాలను నెలకొల్పారు. బ్రిటిష్ రాణి నుంచి "నైట్" బిరుదం పొందారు : గ్రేట్‌బ్రిటన్. స్విట్జర్లాండ్‌ల గౌరవ పౌరసత్వం పొందారు. మెనూహిన్ 11 ఏళ్ళ చిరుతప్రాయంలోనే తన అద్భుత ప్రతిభతో సంగీత ప్రపంచాన్ని మంత్రముగ్ధం చేశారు. బాల్యంలోనే సంగీతరంగంలో ఆయన ఎగురవేసిన ఆ జయకేతనం ఆ తరువాత మెనూహిన్‌ని సంగీత శిఖరాలకేపి సాగించే ఒక జీవితకాలపు పోరాటంలో ప్రవేశ పెట్టింది. ఇప్పుడు 73 ఏళ్ళ వృద్ధాప్యంలో కూడా విలక్షణవయొలిన్ విద్వాంసుడు మెనూహీన్ చురుకుదనం లోను, ఆస క్తిలోను ఎట్టితగ్గుదల ఏర్పడిన సూచనలు కనిపించవు ।

డానికి సిద్ధపడుతున్నాడు.

"నేటి ఆడది అన్ని విషయాల్లో ముందడుగు వేస్తోంది.ఆమెను అబల అనడం -సబల కాదనడం, స్త్రీపురుషుడి కన్నా అల్పురాలని చెప్పడం స్త్రీలోకానికే సిగ్గుచేటు" అన్నాను రోషంగా.

"వేణీ! సమాజం తీరు తెన్నులు గురించి నీకు చెప్పేను. వితంతువయిన ఆడదానికి కోరికలు లేకనా పెళ్ళి చేసుకోడం మానెస్తోంది?మాన ఈ జపు కట్టుబాట్లకి తలవొంచి తన కోరికలు అణచుకుంటోంది. మగవాడు ఎన్ని సందులు_గొందులు తిరిగినా _ ఎన్ని ఇళ్ళలలో దూరినా వాడికేంటోయ్ మగ మహా రాజంటుంది సమాజం. అదే అడదయితే పతిత_తిరుగుబోతు అని ముద్ర వేస్తుంది. ఆ స్త్రీ జీవితంనరకంలా తయారౌతుంది, మగవాడికి కోరిక కలిగితే దులిపేసుకుని వచ్చేయవచ్చు. ఆడది అలా చేస్తే ఫలితం వెంటనే కన్పిస్తుంది.

"ఏమర్రా మీ మాటలు తెమల్లేదా? ఫలహారం చేయండి." అంటూ వేడి వేడి పకోడీలు తీసుకొనివచ్చి ముందుంచారు.

"రుచికరమైన వేడివేడి పకోడీలు ముక్కలుగా త్రుంచుకుని నోట్లోవేసుకుని నములుతున్నారు వారు,

"వేణీ! నీ మనస్సు నొప్పించేను కదూ!"

"నొప్పించడం అసలు విషయం కాదు కానీ. నీ కొన్ని భావాల్తో నేను ఏకీభవించలేకపోతున్నాను. ఆడది అబలకాదు. తను తలుచుకుంటే ఏ పనైనా చేయగలదు." అన్నాను.

"ఎవరి భావాలు వాళ్ళవి. ఈటాపిక్ వదిలేసేయ్. మనస్సులో పెట్టుకోకు. లే!" అంది శారద. శారద దగ్గర వీడ్కోలు తీసుకుని ఇంటిముఖం పట్టాను.

శారద మర్నాడు వచ్చింది కాని వాళ్ళ నాన్నగారికి బదిలీ అయిన కారణంచేత ఆ వూరు వదిలి వెళ్ళిపోతున్న సమాచారం తెచ్చింది. అది వినగానే నా నడుం విరిగినంత పనయింది. పెన్నిధిని కోల్పోతున్నంత బాధ అనిపించింది. శారదకూడా బాధ పడింది. దానికి వీడ్కోలు ఇస్తున్న సమయంలో ఇద్దరి కన్నుల్లో కన్నీటితెర తళుక్కున మెరిసింది.

"వేణీ! ఈ శారద భౌతికంగా నీకు దూరమయినా మానసికంగా నీ చెంతనే వుంటుంది. తరుచూ ఉత్తరాలు రాస్తూ వుండు ఎటువంటి పరిస్థితుల్లోనైనా నీకు సహాయం చేయడానికి ఈ స్నేహితురాలుందన్న విషయం గుర్తుంచుకో." అంటూ వెళుతున్న సమయంలో శారద అన్న మాటలు నా కర్ణపుటాల్లో మారు మ్రోగుతున్నాయి.

గడియారం మూడు గంటలు కొట్టింది. ఉలిక్కిపడ్డాను నేను. నా ఆలోచనలు చెల్లాచెదురయ్యాయి. నిద్ర లేమివల్ల కళ్ళు మండుతున్నాయి. ఈ సమయంలో నా కర్తవ్యం గురించి

ఆలోచించడం ఆరంభించాను. ఏమీ నిర్ణయం చేసుకోలేని అయోమయ పరిస్థితిలో పడిపోయాను.

చివరికి ఓ నిర్ణయానికి వచ్చాను. శారద నాన్నగారు పెద్ద పొజిషన్లో వున్నారు. నా కాళ్ళమీద నేను నిలబడటానికి తప్పకుండా సహాయం చేస్తారు." నేను టైపు పరీక్ష పాసయ్యేను. అతను ఏదో ఉద్యోగం నాకిప్పించగలరు."స్థిర నిర్ణయానికి వచ్చి గడియారం వంక చూశాను, నాలుగుగంటలు కావొస్తోంది.

అక్కయ్యవేపు చూసేను. అమాయకంగా నిద్రపోతోంది. నిద్రలో కూడా ఆమెవదనంపై విచారరేఖలు స్పష్టంగా గోచరమవుతున్నాయి. ఆమె స్థితిజ్ఞప్తికి రాగానే నా కనులు చెమర్చాయి. కన్నీటిని తుడుచుకుంటూ కర్తవ్యం నెరవేర్చడానికి ముందుకడుగు వేశాను.

సూట్ కేసులోకి బట్టలు సర్దుకున్నాను. నా కథలు ప్రచురణ జరిగి

---

## మాస్కోలో అమెరికన్ పుస్తక కేంద్రం!

మాస్కోలో మొట్టమొదటి అమెరికన్ బుక్ సెంటర్ ప్రారంభమైంది. 354 మంది అమెరికన్ ప్రచురణకర్తలు, సోవియట్ పుస్తకవాణిజ్య సంస్థ అయిన "మెజునరోద్నయక్నిగా"ల మధ్య ఒక పెద్ద ఉమ్మడి పథకంగా సెప్టెంబర్ ఒకటోతేదీన ఈపుస్తకకేంద్రం ఏర్పాటైంది. సోవియట్ యూనియన్లో ఏర్పాటవుతున్న ఈమొట్టమొదటి అమెరికన్ బుక్ సెంటర్లో సుమారు 4,000 మంది అమెరికన్ రచయితల పుస్తకాలను శాశ్వతప్రదర్శనకు వుంచుతారు. అమెరికా, సోవియట్ సమాజం నడుమసమాచారం బదలాయింపు స్వేచ్ఛగా జరగడంతో మాస్కోలో ఏర్పాటవుతున్న ఈఅమెరికన్ పుస్తక కేంద్రం ఒక ముఖ్యమైన ముందడుగు అని అమెరికా సమాచారసంస్థ డైరెక్టర్ ఛార్లెస్‌జడ్ విక్ పేర్కొన్నారు. దీనివలన సోవియట్ పాఠకులకు సమకాలీన అమెరికన్ ఆలోచనాధోరణులు, అభిప్రాయాలు, సంస్కృతి, సంస్థల గురించి తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

మాస్కో బుక్ సెంటర్లో ప్రదర్శించే అమెరికన్ పుస్తకాలను సోవియట్ పాఠకులందరూ తిలకించడానికి ఈఒప్పందము ప్రకారం అవకాశం వున్నప్పటికీ.... ఇందలి పుస్తకాలను కొనుగోలుచేసే అవకాశంమాత్రము సోవియట్ ప్రభుత్వము నుంచి విదేశీ మారకద్రవ్యం కేటాయింపును పొందిన విద్యావేత్తలు అధ్యాపకులు, గ్రంథాలయాధికారులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు మొదలైన వారికి మాత్రమే పరిమితంగా వుంటుంది.

నందుకు పత్రికాధిపతులు పంపిన డబ్బు తీసుకుని మెల్లగా స్టేషను వేపు నడిచాను.

నీ గిరూపంలో మార్పు కనిపిస్తోంది. చల్లనిగాలులు మేనుకుతగిలి గిలిగింతలు పెడుతున్నాయి. నన్నుచూసి ఎవరో హేళనగానవ్వుతున్నట్లు భ్రమచెందాను. ఎవ్వరా అన్నట్లు చుట్టూరా చూశాను. ఎవ్వరూలేరు. శారద నన్నుచూసి నవ్వుతున్నట్లు అనిపించింది. శారద వదనం మసక మసకగా నాకళ్ళెదుట నిలచిన భ్రమచెందాను.

"వేణీ! అన్నయ్యమాటకు ఎదురు చెప్పలేక—ఆ ముసలి పెళ్ళికొడుకుని కట్టుకోలేక ఇలా పరుగుపెట్టి వచ్చేస్తున్నావు ...అబలవా సబలవా? పరిస్థితులను ఎదుర్కొనలేక, ఇలా పిరికిగా ఇల్లు వదలి వచ్చేస్తున్నావు. ఇలా వచ్చేసినా అబలవే—ఆ ముసలి పెళ్ళికొడుకుని పెళ్ళి చేసుకున్నా అబలవే. సబల పరిస్థితులను

## దూరదర్శన్ 'దువా'పై దుమారం

పరువునష్టం బిల్లును కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవడంతో పాత్రికేయులు ప్రశాంతిపడినా ధూరదర్శన్ "ఆజ్‌కల్" కార్యక్రమంతో పరువునష్టం బిల్లుపై వినోద్ దువా రూపొందించిన కార్యక్రమంపట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. పత్రికలు రాస్తున్న రాతలవల్లనే ప్రభుత్వానికి పరువునష్టం బిల్లు ప్రవేశపెట్టవలసిన అవసరం వచ్చిందని దువా ఆ కార్యక్రమంలో వ్యాఖ్యానించాడు.

గతంలో దువా రూపొందించిన పెక్కు కార్యక్రమాలు విమర్శకుల ప్రశంసలు పొందాయి. బోఫోర్స్‌పై ఆయన రూపొందించిన కార్యక్రమం సంచలనం సృష్టించి సర్వత్రా చర్చకు కారణమైంది. దువా పరువునష్టం బిల్లుపై రూపొందించిన కార్యక్రమంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌పై పరోక్షంగాఅనేక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ఇంటర్వ్యూ చేసిన ప్రముఖ పాత్రికేయులలో ఎక్స్‌ప్రెస్‌కు చెందిన వారెవరూ లేకపోవడం వల్ల కూడా విమర్శలు వచ్చాయి. వినోద్ దువా చేసిన వ్యాఖ్యలు కొన్ని విమర్శకుల ప్రశంసలు పొందినా ప్రభుత్వశోధనకు వత్తాసుగా ప్రభుత్వ అధీనంలోని దూరదర్శన్‌లో కార్యక్రమాలు రూపొందించడానికి వినోద్ దువా శక్తియుక్తులన్నీ వినియోగించి నల్లబిల్లును సమర్థించడాన్ని ఏకగ్రీవంగా ఖండిస్తున్నారు.